తుమ్మలగుంటలో కాటమరాజులకు ప్రత్యేక పూజలు

- గ్రామస్తులతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సంక్రాంతి పర్వదినాల్లో నాలుగవ రోజైన ముక్కనుమ రోజున తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంటలో కాటమ రాజులకు ప్రత్యేక పూజలు చేసి పొంగళ్లు పెట్టారు.ముళ్లకంపలను కుప్పగా వేసి నిప్పు పెట్టారు. అనాదిగా వస్తున్న ఆచారాన్ని గ్రామ పెద్దలతో కలసి ఘనంగా నిర్వహించారు.తుమ్మలగుంట చెరువు కట్ట వద్ద ఉసిరి చెట్టుకు పూజ చేస్తూ గ్రామస్తులతో సరదాగా గడిపారు.స్థానిక మహిళలు పొంగళ్లు పెట్టి నైవేద్యంగా సమర్పించిన బెల్లం ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం గ్రామ దేవతలకు పూజలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు.

కారాకొల్లులో కలవగుంట భరత్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డిని మంగళవారం తొట్టంబేడు మండలం కారాకొల్లులో అభిమానులు ఘనంగా సన్మానం చేశారు. కలవగుంట భరత్ రెడ్డిని ఇటీవల జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కారాకొల్లులో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన సేవలను కొనియాడారు. కలవగుంట భరత్ రెడ్డి అతి చిన్నవయసులోనే సంఘ సేవకులుగా మారి అందరి అభిమానం చూరగొంటున్నారని ఈ సందర్భంగా వారు చెప్పారు. కలవగుంట భరత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పలువురు సూచించారు. ఈయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు కోరుకున్నారు. కాగా సన్మానం కార్యక్రమం సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి కారాకొల్లు యువతకు క్రికెట్ బ్యాట్, బాల్స్ క్యారం బోర్డును అందించారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే మా అజెండా

42వ డివిజన్ లో పర్యటించిన మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించడమే మా ధ్యేయమని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. 42 వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి అభ్యర్థన మేరకు మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి రామచంద్ర నగర్, ద్వారకా నగర్ ఏరియా లలో గీతాంజలి స్కూల్ వద్ద, రోడ్డు, అండర్ డ్రైనేజీ లైన్ దెబ్బతిన్నా పరిశీలించారు. మేయర్, కమీషనర్ సంయుక్తంగా పరిశీలించిన తర్వాత ఇంజనీరింగ్ అధికారులను అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. చుట్టుపక్కల అపార్ట్మెంట్లు, స్కూల్స్, హోటల్స్ ఉన్నాయని, వర్షాలు వచ్చినాక చాలా ఇబ్బంది కలుగుతుందని అందువల్ల సి.సి డ్రైన్, భూగర్భ అండర్ డ్రైనేజ్ లైన్, రోడ్డు కల్పించాలని మేయర్, కమిషనర్ వార్డు కార్పొరేటర్ ఇబ్బందులు తెలియజేశారు.త్వరలో టెండర్లు పిలిచి పని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ తెలియజేశారు.తిరుమల బైపాస్ రోడ్డు నుండి రామచంద్ర నగర్ పైన కేటీ రోడ్డు వరకు ఉన్న ప్రభుత్వ స్థలంలో 25 అడుగుల రోడ్డు కు ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక సమర్పించవలసిందిగా మేయర్, కమిషనర్ ఆదేశించారు. 42 వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, యస్.ఈ. మోహన్,యం.ఈ. వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాధికారి హరికృష్ణ డి.ఈ. విజయ్ కుమార్ రెడ్డి, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా తెప్పోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బొలిగల

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా,వెంకటగిరి టౌన్,కుమ్మరిగుంట లో శ్రీ శిరిడి సాయిబాబా వారి 33వ తెప్పోత్సవము కార్యక్రమంలో పాల్గొని శ్రీ శిరిడి సాయిబాబా వారిని దర్శించుకొని సాయిబాబా వారి ఆశీస్సులు పొందిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ అనంతరం డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని శ్రీ శిరిడి సాయిబాబా వారిని కోరుకుంటూ.ఈ తెప్పోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ చార్టెడ్ అకౌంట్స్ చిన్న మస్తాన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు స్నేహితులు,అభిమానులు పాల్గొని శ్రీ శిరిడి సాయిబాబా వారి ఆశీస్సులు పొందారు.

అతివేగం, మద్యపాన సేవనం ప్రమాదకరం

విశాలాంధ్ర - గూడూరు : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలో టోల్ వే సిబ్బంది మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ నుండి చిల్లకూరు జంక్షన్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆ కంపెనీ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆఫీసర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ భద్రతా వారోత్సవాలు సందర్భంగా ప్రతిరోజు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చివరి రోజు ర్యాలీ నిర్వహించామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు, డ్రైవర్లకు హెల్మెట్లు, భారీ వాహన డ్రైవర్లకు సీట్ బెల్టులు తప్పనిసరి అన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోల్ వే అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర రక్షణ మంత్రి సలహాదారు సతీష్ రెడ్డి శ్రీసిటీ పర్యటన

విశాలాంధ్ర- సత్యవేడు: ఆత్మనిర్భర్ భారత్ పథకం బలోపేతం కోసం పలు వినూత్న తయారీపద్ధతులద్వారా తయారీ రంగాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందంటూ కేంద్రరక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీసిటీలో పర్యటించి స్థానిక పరిశ్రమల సీనియర్ మేనేజర్లతో సమావేశమయ్యారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి పరిశ్రమల ప్రతినిధులకుపరిచయం చేశారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో తమ సత్తా చాటేందుకు పరిశ్రమలకు ఇది సరైన అవకాశంగా తాను భావిస్తున్నాననిఅన్నారు.సమావేశంలో 'వినూత్న తయారీ- ఆత్మనిర్భర్ భారత్' అంశంపై ప్రసంగించిన డాక్టర్ సతీష్ రెడ్డి, వినూతనత్వానికిపెద్దపీట వేస్తున్న భారత ప్రభుత్వం, రక్షణ శాఖతోసహా అనేక రంగాలలోప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' పథకాల ద్వారాచురుకైన విధానాలతో స్వదేశీ సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.దేశంలో స్వయం సమృద్ధి ఆవశ్యకతనుతెలియచేస్తూ, గుర్తించిన రంగాలలో కేంద్రీకృత పరిశోధనలు చేయడం కోసం విద్యాసంస్థలతో చేతులు కలపవలసిన అవసరం ఉందనివివరించారు. వివిధ విధానాల రూపకల్పనలు, నిరంతర చర్యలు, సాంకేతిక బదిలీల ద్వారా దేశీయ పరిశ్రమ సాంకేతిక సామర్థ్యాలను గణనీయంగా పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశాన్ని అధునాతన తయారీ కేంద్రంగా మార్చడానికి ఇది దోహదపడతాయన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్ట్-అప్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి ప్రభుత్వ విధానాల ఫలితంగా అనేక కొత్త అవకాశాలు ఉద్భవిస్తాయనిచెప్పారు. దేశంలో పరిశోధనలుమరియు ఉత్పాదకానుకుల పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఇవి సహకరిస్తాయన్నారు.శ్రీసిటీలో జరుగుతున్న వేగవంతమైన పారిశ్రామిక పురోగతిని అభినందిస్తూ, కొన్ని పరిశ్రమలు దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ఉత్పత్తులు చేపట్టడంతో పాటు, గణనీయంగా ఎగుమతులు కూడా చేస్తూ 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారాన్ని ప్రోత్సహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న అంశాలపైప్రభుత్వ దృక్పథాన్ని మెరుగుపరిచేందుకు సూచనలు ఇవ్వాలని ఆయన పరిశ్రమ ప్రతినిధులను కోరారు. తన ప్రసంగం అనంతరం వివిధ అంశాలపై పలువురిసందేహాలను నివృత్తి చేశారు.పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలు చుట్టిచూసిన డాక్టర్ సతీష్ రెడ్డి, బ్యూరోలెక్స్పరిశ్రమనుసందర్శించి, ఉత్పత్తుల తీరును పరిశీలించారు.

అంగరంగ వైభవంగా సాంస్కృతిక కళా సోయగం

రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "సంక్రాంతి" ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గ మండల పరిధిలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా "రోజా చారిటబుల్ ట్రస్ట్" నేతృత్వంలో సంక్రాంతి మరియు కొండచుట్టు ఉత్సవం సందర్భంగా నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి అపూర్వ స్పందన లభించింది.తెలుగు వారి సాంప్రదాయంగా, అలంకరించిన ఎద్దుల బండిలో మంత్రి రోజా ప్రముఖ సినీ నటులు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ అలీతో సభా వేదిక వద్దకు వచ్చారు.నగరి నియోజకవర్గం లోని మహిళలు వేసిన కనుల విందైన రంగురంగుల రంగవల్లులను మంత్రి సందర్శించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం నిండుగా చెరుకు గడల అలంకరణలతో సాంప్రదాయ దుస్తులతో గంగిరెద్దుల సవ్వడితో, కోడి పందేల జోరుతో పండుగ జోష్ ని పెంచారు.రాష్ట్ర మంత్రి రోజా స్వయంగా మహిళలకు మట్టి గాజులు వేసి, మెహందీ పెట్టి పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు. సంక్రాంతి సందర్బంగా పొంగళ్ళు పెట్టారు. అనంతరం చిలకజోష్యం స్టాల్ ను సందర్శించారు చిన్నారుల కోలాటాలు, భరత నాట్య ప్రదర్శనలు, హరికథా ప్రదర్శన అహూతులను ఆకట్టుకుంది.మంత్రి తన అత్త షణ్ముగం పుట్టినరోజును పురస్కరించుకొని సభా వేదిక పై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆద్యంతం ఛలోక్తులతో మాట్లాడిన ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్, ప్రముఖ నటులు అలీ చిన్నతనంలో తనకు వచ్చిన మొదటి బహుమతి లైఫ్ బాయ్ సోప్ గురించి చెప్పడం విశేషం.ఈ సందర్బంగా మంత్రి ఆర్.కే.రోజా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఏమి కావాలి అనేది ఇస్తున్నారని అన్నారు. నగరి కొండచుట్టూ మహోత్సవం లో 21మంది దేవుళ్ళు చక్కని అలంకరణలతో ఆశీర్వదిస్తారని తెలిపారు.2004 వ సంవత్సరం నుంచి కొండ చుట్టూ ఉత్సవానికి హాజరవుతున్నానని, ప్రస్తుతం పర్యటక శాఖ మంత్రి గా హాజరువుతున్నానని ఆనందంగా చెప్పారు.భవాని ఐలాండ్ లో జనవరి 11నుంచి 16 వ తేదీ వరకు ఆరు రోజుల పాటు గ్రామీణ వాతావరణం ను సృష్టించగా ప్రజలు తమ కుటుంబాలతో ఎంజాయ్ చేశారని చెప్పారు.విజేతలకు బహుమతులుప్రథమ బహుమతిని(ఫ్రిడ్జ్) నగరి కి చెందిన విజయకుమారి, గిరిజ, రెండవ బహుమతిని (వాషింగ్ మెషిన్) పుదుపేటకు చెందిన తేన్మోలి, భవ్య, తృతీయ బహుమతిని (ఎల్ఈడి టీవీ)గుడ్డి కంద్రిగకు చెందిన దివ్య, లక్కమ్మకన్సలేషన్ బహుమతులుగా (ఫెడల్ ఫాన్స్) పుత్తూరు కు చెందిన వాణి, వందన, నగరికి చెందిన లత, సౌమ్య, వి.కే.ఆర్. పురానికి చెందిన విజయ కుమారి, శాంతి, పుత్తూరుకు చెందిన ముత్తులక్ష్మి, నాగేశ్వరి, పుష్పంజలి, జమున, చిన్న తంగల్ కు చెందిన యమున, చందన కుమారి, చింతల పట్టేడకు చెందిన లక్ష్మి, సరస్వతి, నగరికి చెందిన గ్రేస్, సుజాత, గుండ్రజుకుప్పంకు చెందిన పార్వతి చాందిని,లోకేశ్వరి, షాలిని లు సాధించారు ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ,తుడా సెక్రటరీ లక్ష్మి, నగరి, పుత్తూరు మునిసిపల్, నగరి రూరల్, పుత్తూరు రూరల్, వడమల పేట, నింద్ర, విజయపురం మండల ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ కమీషనర్, వివిధ కమిటీల చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హై రిస్క్ గర్భవతుల ప్రసవానికి మెడికల్ ఆఫీసర్‌లదే రవాణా భాధ్యత

ఈ నెల 19 నుండి 24 వరకు ఆధార్ అప్ డేట్ కు అవకాశం -ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో హై రిస్క్ గర్భవతుల ప్రసవ భాధ్యత తో పాటు రవాణా ఎర్పాటు పి హెచ్. సి. మెడికల్ ఆఫసర్లు చూడాలని 108 అందుబాటులోకి రాకపోతే ప్రవేట్ వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఇందుకోసం రూ.10 వేలు వంతున పి హెచ్ సి లకు కేటాయించామని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలోని డివిజన్, మండల స్థాయి అధికారులతో కో - ఆర్డినేశన్ సమావేశం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ గర్భవతుల పై మెడికల్ ఆఫీసర్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మాతృ శిశు మరణాలు అనేది జిల్లాలో ఒక్కటీ జరగరాదని తెలిపారు. సిడి., ఎన్‌సిడి. సర్వే తరచూ నిర్వహించాలని ఏ ఎన్ ఎం లు కనీసం 10 ఐ డి లకు తక్కువ సర్వే వుండాలని అన్నారు. అనీమియా గుర్తించిన వారి సంపూర్ణ పోషణ ఫుడ్ సరిగా అందుతున్నదా లేదా పర్యవేక్షణ వుండాలని అన్నారు. అంగన్ వాడి లో పిల్లలు బరువు, పొడవు తక్కువ , రక్తహీనత తప్పనిసరి పరీక్షలు చేసి గుర్తించి వారి బాలమృతం కచ్చితంగా అందాలని అన్నారు. సచివాలయం పరిధిలో 0-5 పిల్లలు, గర్భవతులు లిస్ట్ అందుబాటు లో వుండాలి అన్నారు. ఇక పై తహశీల్దారులు , ఎండిఓలు సచివాలయ పరిశీలనలో అంగన్వాడి, ఏఎన్ఎం ల పనితీరు పరిశీలించాలి అన్నారు. సచివాలయం సిబ్బంది పర్యటనలో సమస్యలు గుర్తించి యాప్ లో అప్ లోడ్ చేసిన విద్యాశాఖకు సంబంధించి పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు , విద్యుత్ వంటివి ఎంఈఓ , ఎంపిడిఓ లు బాధ్యతతో సకాలంలో పరిష్కారం చూపాలని అన్నారు. హిమోగ్లోబిన్ పరీక్షలు ఇంకా 120 స్కూల్ లలో పరీక్షలు జరగాలి , ఈనెల 19 న పాఠశాలలు ప్రారంభమవుతాయి రెండు రోజుల్లో పూర్తి కావాలి అన్నారు. ఇప్పటి వరకు 110 మంది వున్నారు అదనంగా చిక్కీలు, ఇతర కావలసినవి అందిస్తే తగ్గించగలుగుతాము అన్నారు. తమ వంతు భాధ్యతగా అధికారులు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం పై దృష్టి పెట్టాలని అన్నారు. జలజీవన్ మిషన్ పనులు ఇంజనీరింగ్ అధికారులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరగా పూర్తి కావాలి అన్నారు. సచివాలయాలకు అనుబంధంగా కమ్యూనిటీ కాంప్లెక్స్ స్థలాలు కేటాయింపు, నిర్మాణాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఏపిఐఐసికి అప్పగించిన భూముల 12000 ఎకరాలు జిఓలు వచ్చినా ఇంకా పేరు మారలేదు, మ్యుటేషన్ పూర్తి కావాలని లేదంటే పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అవుతుంది వారంలో పూర్తి కావాలని అన్నారు. టిడ్కో, జగనన్న గృహాలకు అవసరమైన రుణాలు మంజూరుకు డిఆర్‌డిఎ, డ్వామా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఆధార్ క్యాంప్ లో ఉద్యోగస్తులు అప్ డేట్స్ చేసుకునేలా చూడాలి , పుట్టిన పిల్లల ను ఆరోగ్యశ్రీ నమోదు చూడాలని అన్నారు.గ్రామాలలో వున్న నిరుద్యోగ యువతను సచివాలయంలో ప్రవేట్ ఉద్యోగ అవకాశాలు కు నమోదు చూడాలని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అవకాశం వుంది అన్నారు. సచివాలయం హాజరు శాతం తక్కువ వుంది అన్నారు. పౌర సేవలు పెంచాలి అన్నారు. ఉద్యోగులు నేటి నుండి హాజరు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస రావు , ఆర్డీఓ కిరణ్ కుమార్ జిల్లా అధికారులు, కలెక్టరేట్ నుండి పాల్గొనగా డివిజన్, మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వంటచెరుకు కరువాయే - గ్యాస్ ధరలు బరువాయే

విశాలాంధ్ర-తొండూరు: ఒక వైపు వంట చెరుకు (కట్టెలు) కరువయ్యాయి మరో వైపు వంట గ్యాస్ సిలెండురు ధరలు బరువయ్యాయి. దీంతో పేదలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ సిలెండరు ధర రూ.1100లు పలుకుతున్నట్లు గ్యాస్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం పలుమార్లు వంట గ్యాస్ ధరలను పెంచుతూ వచ్చింది. బీజేపీ అధికారం చేపట్టక ముందు వంట గ్యాస్ సిలెండరు ధర రూ.700లు ఉండేదని వినియోగదారులు చెబుతున్నారు. ఈ ఎనిమిదన్నరేళ్లలోనే రూ.1150లకు పెరిగిపోవడంతో సామాన్యులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలు పెంచాలని విపక్షాలు అనేక మార్లు నిరసన ర్యాలీలు, ఉద్యమాలు చేసినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ఒకింత ఆలోచింపకపోవడం దుర్మార్గమని సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలు మొదలుకుని పట్నం వరకు చాలా మంది కట్టెలపొయ్యినే వాడుతూ వచ్చారు. గ్రామీణ ప్రాంతాలు వంద శాతం కట్టెలపొయ్యిపైనే ఆధారపడ్డారు. కాలక్రమేణా ప్రభుత్వాలలలో మార్పు వచ్చింది. కాలుష్య నియంత్రణ పేరిట వంట గ్యాస్‌ను వినియోగంలోకి తీసుకొచ్చారు. దీపం వంటి పథకాలు అమలు చేసి వంట గ్యాస్‌ను అలవరచుకునేలా ప్రభుత్వాలు పాలన సాగించాయి. 2014 తర్వాత జరిగిన ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టింది. అలాగే రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలపై పెంపుపై దృష్టి సారించారు. ఈ క్రమంలో అనేక మార్లు వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ వంట గ్యాస్ ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. తాను పట్టిన మూడేకాళ్లు అన్న చందంగా విపక్షాల ఆందోళనకు కనీసం ఒక మెట్టుకూడా కేంద్రం ప్రభుత్వం దిగిరాలేదు. 2019 ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ వంట గ్యాస్ సిలెండరు ధరల తగ్గింపు విషయం ప్రస్తావనే లేదు. పెరిగిందేకాని తగ్గకపోవడం పట్ల వినియోగదారులు వాపోతున్నారు. ఇక ముమ్ముందు వంట గ్యాస్ సిలెండరు ధరలు మరింత ప్రియమవుతాయోనన్న ఆందోళన పేదలు వెంటాడుతోంది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి వినియోగదారులకు అందుబాటులో ఉండేలా వంట గ్యాస్ సిలెండరు ధరలు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీలు, అధికారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

నందలూరు రైల్వే లోని క్రూ కంట్రోల్ తరలించవద్దు

- రాజంపేట నందలూరు రైల్వే కేంద్రాలలో పలు రైళ్లు ఆపాలి: ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర -రాజంపేట: నందలూరు రైల్వే కేంద్రంలోని గ్రూప్ కంట్రోల్ తరలించవద్దని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. మంగళవారం బోయినపల్లిలోని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అద్వర్యంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్ అధ్వర్యంలో కలవడం జరిగింది. నందలూరులోని రైల్వేక్రూ కేంద్రాన్ని ఎర్రగుంట్లకు తరలించవద్దని తద్వారా నందలూర్ రైల్వే కేంద్రం నిర్మానుష్యంగా మారిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే లోకో షెడ్ మూతపడడంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది నష్టపోయారన్నారు. ప్రస్తుతం బ్రిటిష్ పరిపాలన నుండి నందలూరు రైల్వే కేంద్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అలాంటి రైల్వే కేంద్రంలో కంట్రోల్ కేంద్రాన్ని తరలించడం దారుణం అన్నారు. కరోనా ముందు ఉన్న అన్ని రైళ్ళను నిలుపుదల చేయాలని,నందలూరు రాజంపేట రైల్వే స్టేషన్లో జయంతి జనతా మెయిల్ ఎక్స్‌ప్రెస్ దాదర్ వెంకటాద్రి రాయలసీమ సూపర్ ఫాస్ట్ మిగిలిన అని రైళ్లను ఆపాలని కోరారు.స్పందించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెంటనే రైల్వే జనరల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు నందలూరులోని గ్రూప్ కేంద్రాన్ని ఇతర ప్రాంతాన్ని తరలించడం తగదని ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని సూచించారు. ఇప్పటికే నం దలూరు అన్ని రకాలుగా నష్టపోయిందని ఇలాంటి తరుణంలో చాలా కాలంగా ఉన్న క్రూ కేంద్రాన్ని తరలించడం ఎంతవరకు సబబన్నారు.ప్రజల ఆకాంక్ష విజ్ఞప్తి మేరకు కేంద్రాన్ని తరలించవద్దన్నారు. ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రితో పాటు బోర్డు చైర్మన్ ను కలుస్తామని రైల్లు ఆపుదలకు కూడా కృషి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు కో ఆప్షన్ సభ్యులు కలిమ్ వైకాపా నాయకులు హిమగిరి .మన్సూర్ . తుమ్మల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలి

జగనన్న కాలనీ లబ్ధిదారులతో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు జగనన్న కాలనీలలో నిర్మాణానికి అవసరమైన కరెంటు, నీళ్లు,మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించలేదని అందువలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే 1.80 లక్షల రూపాయలను 5 లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బాధితుల పక్షాన సిపిఐ పోరుబాటలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలంలోని కొప్పర్తి జగనన్న కాలనీలోని సిపిఐ ప్రతినిధి బృందం కలియతిరిగి లబ్ధిదారులతో స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గాలిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ రెండు మాసాల దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టిందని ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా అందరికీ ఇల్లు అన్న నినాదంతో 2019 జులై 1 రాష్ట్రంలో 924 జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి మొదటి విడతగా 2019 ఆగస్టు 26న 15,3810 లను పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమైందని రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు మంజూరు చేసినప్పటికీ కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలుఏమాత్రం సరిపోవటం లేదని దానికి తోడుగా లక్షల రూపాయలు లబ్ధిదారులు వడ్డీలకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అందుకు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీకి వందకు చెల్లిస్తూ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇంటి స్థలం కేవలం 437 చదరపు అడుగులలో ఇల్లు నిర్మాణం చేపట్టినప్పటికీ అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందని ఇప్పటికైనా సీఎం జగన్ పునరాలోచించి ఇంటికి నిర్మాణానికి ఇచ్చే వ్యయం మొత్తాన్ని 5లక్షలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నేటి నుండి ఫిబ్రవరి 22 వరకు దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టారని ఈ పోరాటంలో జగనన్న కాలనీ లబ్ధిదారులు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి 17 నుండి 30 వరకు లబ్ధిదారుల సంతకాల సేకరణ 3న లబ్ధిదారులతో మండలాల్లో, నియోజకవర్గ జిల్లా కేంద్రాల్లో బాధితులతో వినతి పత్రాలు సమర్పణ, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ఆందోళన లతోపాటు అంతిమంగా ఫిబ్రవరి 22వ తేదీన విజయవాడ నగరంలో మహా ధర్నాకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీ లబ్ధిదారులు వేలాదిగా పాల్గొనాల్సిన అవసరం ఉందని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, గుంటి వేణుగోపాల్,నగర సహాయ కార్యదర్శి కేసి బాదుల్లా, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, నానేపాటి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. లింగన్న, నాయకులు హుస్సేన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పదకవిత పితామహుడు అన్నమయ్య

విశాలాంధ్ర -రాజంపేట : జ్ఞాన ప్రధాత శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు అని బీజేపీ పార్లమెంట్ ఇంచార్జి సాయి లోకేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తాళ్లపాక గ్రామంలో వెలసిన శ్అన్నమాచార్య ధ్యాన మందిరంలో అన్నమాచార్య సంకీర్తన సేవాసమితి బెంగళూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం అన్నమాచార్య సంకీర్తన ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలచే ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్ బ్యాక్ కమిటీ సభ్యులు, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి సాయి లోకేష్ పాల్గొని భక్తిశ్రద్ధలతో సంకీర్తనాలాపన గావించారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ తొలి వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు అయిన అన్నమాచార్యులు తన సంకీర్తనలతో ప్రజలలోని అజ్ఞానాంధకారాలను తొలగించడమే కాక ఆధ్యాత్మికతకు, భక్తి ప్రవర్తలకు బీజం వేశారని తెలిపారు. తన సంకీర్తనలతో సమాజంలోని అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన గొప్ప అభ్యుదయ వాది అని కొనియాడారు. అటువంటి దివ్య పురుషుడిని స్మరించుకుంటూ ప్రతి ఏటా అన్నమయ్య సంకీర్తన సేవాసమితి బెంగళూరు వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలో సంకీర్తనలాపన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు, సురేష్ రాజు, షబ్బీర్ అహ్మద్ మరియు గ్రామ పెద్దలు అదృష్ట దీపుడు, కొత్తపల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మైనార్టీలపై జరుగుతున్న దాడులతో వైసీపీ నుండి బయటకు రావాలి

టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సామాజికవేత్త సయ్యద్ సుహేల్ భాష మంగళవారం రోజున తన నివాసం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేతం కోసం సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి ప్రజలతో మమేకము అవుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపడం వలన ప్రజల్లో చైతన్యం వచ్చి తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులు అవుతున్నారని మొన్నటికి మొన్న వైయస్సార్ పార్టీ పుంగనూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసుల ద్వారా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయించి నన్ను జైలు పాలు చేయడం జరిగిందన్నారు రాజ్యాంగ బద్ధంగా నాకున్న హక్కుల మేరకు స్వతంత్రంగా స్వేచ్ఛగా ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం నేరంగా భావించి పోలీసులు వైసీపీ నాయకులు చెప్పిన విధంగా మాపై అక్రమ కేసులు పెట్టడం జరుగుతున్నదని తెలియజేశారు ఏమి చేయనీ నేరానికి నేను నాలుగు రోజులు పాటు అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ జైలు నందు శిక్ష అనుభవించడం జరిగిందన్నారు మా పార్టీ అండదండలతో బయటకు రావడం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు నన్ను హక్కున చేర్చుకుని రానున్న రోజుల్లో పోరాటం చేయడం కొరకు ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా కల్పించడం జరిగిందన్నారు అంతేగాక రొంపిచర్ల గ్రామంలో. వైసిపి టిడిపి వర్గీయులు మధ్య ఘర్షణ జరిగితే పోలీసులు మాత్రం 11 మంది మైనార్టీ యువకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పీలేరు సబ్ జైలుకు వచ్చి మైనార్టీ యువకులను పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు నియోజకవర్గ పరిధిలో మైనార్టీలపైనే ఇష్టారాజ్యంగా వైసిపి నాయకులు దాడులు చేయడం అక్రమ కేసులు పెట్టడం జరుగుతున్నదని తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనార్టీలంతా వైయస్సార్ పార్టీ గెలుపు కోసం 2019 ఎన్నికల్లో పనిచేయడం జరిగిందని అయినా కూడా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వాలు ఇచ్చే మైనార్టీ పథకాలను తొలగించడంతోపాటు మైనార్టీలపై వివక్ష చూపుతూ రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలకు చెందిన ఆస్తులు లాక్కోవడంతోపాటు అధికంగా మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు అందుకనే ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీలు ముఖ్యంగా పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న మైనార్టీలు వైసీపీ దాడులపై మేల్కొని వైఎస్సార్ పార్టీ నుండి బయటికి వచ్చి మైనార్టీ ల సంక్షేమం కోసం పనిచేసే తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు.

కుప్పం కొత్తపేటలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కుప్పం : సంక్రాంతి వేడు కలు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునస్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. భోగి మంటలతో ప్రారంభించిన ఈ వేడుకల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సా హాలతో గడిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునుస్వామి గోవులకు పూజలు చేసి కనుమ పండుగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మున్సిపల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఎల్లప్పుడూ సుసంపన్నంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ప్రజలతోపాటు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం: ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం - పలమనేరు జాతీయ రహదారి, గణేష్ పురం క్రాస్ వద్ద అక్రమంగా గంజాయి తరలింపు పై పక్కా సమాచారం ఉండడంతో వాహనములను తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు గంజాయిని సంచిలో తీసుకుని వెళ్తుండగా కుప్పం రూరల్ పోలీసులును చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని ఆ సంచి తెరచి చూడగా అందులో సుమారు నాలుగు కిలోల గంజాయి వుండటం తో స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రియాజ్ అహ్మద్ తెలిపారు. పలమనేరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి శ్రీ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో గుడుపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది వడివేల్ నాయక్, రూరల్ సర్కిల్ ఐ.డి పార్టీ సిబ్బంది నటరాజు, రత్నం, అరుణాచలం తో కలిసి అక్రమంగా తరలిస్తున్న సుమారు 32 వేలు రూపాయలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకొని, అక్రమ గంజాయి తరలింపుకు పాల్పడిన కుప్పం మండలం కొనైకుంట గ్రామానికి చెందిన సత్యవేలు, గోపి అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కుప్పం రూరల్ సి.ఐ రియాజ్ అహ్మద్ తెలిపారు.

నేటి నుంచి ముఖ ఆధారిత హాజరు

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లాలో నేటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరు పూర్తిస్థాయిలో అమలు కానున్నది. ఇది వరకే జిల్లాస్థాయి కార్యాలయాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుండగా బుధవారం నుంచి జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ని ఉద్యోగులుకు ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి కార్యాలయంలోని సిబ్బంది ప్రతిరోజూ విధిగా ఉదయం సాయంత్రం ఈ తరహా హాజరును కొనసాగించ కొనసాగించాల్సి ఉంది. ఇందుకోసం శాఖలవారిగా ప్రత్యేక యాప్ లను రూపొందించారు. ప్రతి ఉద్యోగి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని తమ కార్యాలయ పరిధిలోనే ఈ హాజరు ప్రక్రియను కొనసాగించాల్సి ఉంది. జిల్లా కేంద్రంలోని ఉన్న శాఖలో ఇప్పటికే అమలవుతున్న ముఖహాదారిత హాజరు సంబంధించి సర్వర్ సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగుల అవస్థలు పడుతున్నారు, తాజాగా బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సర్వర్ సక్రంగా అందుబాటులో ఉంటుందో లేదో అన్న ఆందోళన ఉద్యోగులు నెలకొంది.

ఏపీ రాష్ట్ర రెడ్డి సంఘం అడ్వైజర్ గా అమర్నాథ్ రెడ్డి

పలమనేరు-విశాలాంధ్ర : ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర సలహాదారుగా చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన ఆర్ అమర్నాథరెడ్డి (పల్లె రుచులు) వీరిని వ్యవస్థాపక అధ్యక్షుడు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగిందనితెలిపారు. ఈ పదవి తనకు రావడం పట్ల స్నేహితులు మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులకు ప్రతి ఇంటికి 5 లక్షలు మంజూరు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో జగనన్న కాలనీ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూపాయలు 1,80,000 చాలదని 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో జగనన్న కాలనీ లబ్ధిదారులతో కలిసి సంతకాలు సేకరణ చేయాలని పిలుపులో భాగంగా మంగళవారం ఉదయం 11: 00 గంటలకు పలమనేరు నియోజకవర్గంలోని కర్నోల్ గుట్ట కస్తూర్బా స్కూల్ వద్ద నున్న జగనన్న కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం పలమనేరు యోజకవర్గం కార్యదర్శి ఏ.గుర్రప్ప, బంగారుపాళ్యం మండలం పార్టీ శాఖ కార్యదర్శి రామమూర్తి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పి.గజేంద్రబాబులు పాల్గొని పలమనేరులో పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం జగనన్న కాలనీలో కరపత్రాలను పంచుతూ పోస్టర్లను అంటించి సంతకాలు సేకరణ చేపట్టారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేద్దాం :జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర-చిత్తూరు : డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దా మని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజ శేఖర్ పేర్కొన్నారు.మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ నందు స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలోడిఆర్ఓ, జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి తో కలిసి విద్యా శాఖ,ఇంటర్మీడియట్ బోర్డ్, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఇతర సంబంధిత అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమా జం ఏర్పాటు కు తీసు కోవాల్సిన చర్యలపై సమన్వ య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడు తూ ముఖ్యంగా కాలేజీ లలో విద్యను అభ్యసించే యువత డ్రగ్స్ బారిన పడ కుండా ప్రతిప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో యాజమాన్యం పర్య వేక్షణ ఉండాలని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్ఫలి తాలపై విద్యార్థులకు అవ గాహన పెంచాలని ఇందుకు సంబంధిం చిన బ్యానర్లను పోస్ట ర్లు హెూర్డింగులను ప్రతి కాలేజీలలో ఏర్పాటు చేయాలని సూచించారు..రాబోయే తరం దేశ భవి ష్యత్తుకు అభివృద్ధికి తోడ్పాటును అం దించేలా ఉండేలా కృషి చేయాలన్నారు. జిల్లా లోనిఅన్ని మున్సిపాలిటీలలో,బస్టాండ్లు, రైల్వే స్టేషన్,ముఖ్య కూడ లిలలో ప్రజలకు ఈ అంశానికి సంబంధిం చిన ప్రభుత్వం చే ఆమోదించబడ్డ బ్యానర్లు,హెూర్డింగ్స్ ఏర్పాటు చేయా లని తెలిపారు.పిల్లల భవిష్యత్తుపై తల్లిదం డ్రులకు ఎక్కువఆలో చనఉంటుందని, ఇటు వంటి కార్యక లాపాలకు సంబం ధించి ఎటువంటి సమాచారం ఉన్న 14500 నెంబర్ కు ఫిర్యాదుచేయవచ్చు నని తెలిపారు.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు అన్ని కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలి తాలకు సంబంధించి విద్యార్థులకు అవ గాహన పెంచాలని మరియు జిల్లాలో డ్రగ్స్ అమ్మే ప్రాంతా లు,డ్రగ్స్ జిల్లాలోకి రాకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానంగా 18-21సంవత్సరాలు కలిగిన యువత, స్లామ్ ఏరియా లలో డ్రగ్స్ వాడకం పై నిఘా ను పెంచాల న్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఏ ఈ ఎస్ అయిషా, ఇంటర్మీడియట్ బోర్డ్ కు సంబంధించిన అధికారి రెడ్డి,చిత్తూ రు డిఎల్ డి ఓ రవికుమార్,డివైఈఓ చంద్రశేఖర్ ఇతర సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

నగరపాలక కార్యాలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - చిత్తూరు : నగరపాలక కార్యాలయంలో నగర కమిషనర్ జె అరుణ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉదయం కార్యాలయంలో విధులకు హాజరైన కమిషనర్ నేరుగా పురసేవ కేంద్రం,రెవెన్యూ విభాగం, ప్రజారోగ్య విభాగంలోని బర్త్ అండ్ డెత్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యాలయంలో పురసేవ కేంద్రంలో నగదు, చిట్టా పుస్తకాలు, రెవెన్యూ రసీదులను పరిశీలించారు. రెవెన్యూ పన్నుల వసూళ్లకు సంబంధించిన ప్రక్రియ అంతా ఆన్లైన్లో నిర్వహించవలసిన నేపథ్యంలో మాన్యువల్ బిల్ పుస్తకాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 43 బిల్లు పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని సమగ్రంగా విచారించాలని ఆదేశించారు. పన్నుల చెల్లింపునకు సంబంధించి మాన్యువల్ రసీదులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని, చెల్లింపులు అంతా ఆన్లైన్లోనే జరగాలన్నారు. రెవెన్యూ విభాగంలో పన్నుల వసూలుకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ఆస్తిపన్ను వసూళ్లకు సంబంధించి రిబేటు తదితర అంశాలపై నగరంలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజారోగ్య విభాగంలోని బర్త్ అండ్ డెత్ రిజిస్టర్లు, చలానాలను పరిశీలించారు. చలానాలు ద్వారా చెల్లించిన నగదు ఏ ఖాతాలకు జమ అవుతుందో తనిఖీలు చేశారు. మాన్యువల్ బిల్లులను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించరాదని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శిల్పారామంలో కళాతరంగిణి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : క డప పట్టణంలోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని సోమవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు . శాస్త్రీయ ,జానపద , సాంప్రదాయ , సినీ నృత్యాలతో అలరించిన విద్యార్థులను శిల్పారామాల రాష్ట్ర సి ఈ ఓ శ్యాంసుందర్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు , జ్ఞాపికలందజేశారు . అలాగే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ నిచ్చిన కళాతరంగిణి వ్యవస్థాపకులు రాజేష్ బాబు ను సత్కరించి జ్ఞాపిక నందజేశారు . ఈ కార్యక్రమంలో శిల్పరామం ఎ ఓ శివప్రసాద్ రెడ్డి , ఆర్గనైజర్ పద్మాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలి

విశాలాంధ్ర -తిరుపతి: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు కి భారతరత్న వెంటనే ప్రకటించాలని వెంకటగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గరిటి చెంచయ్య యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక వెంకటగిరి పట్టణంలో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రపంచ సినీ,రాజకీయ రంగాలలో కొత్త ఒరవడిని నెలకొల్పిన గొప్ప వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు. వారు మన తెలుగు వారుగా పుట్టడం మనందరికీ గర్వకారణం. పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక, సినిమాల్లో నిర్మాతగా, దర్శకులుగా, స్క్రీన్ప్లే బాధ్యతలు నిర్వర్తిస్తూ శ్రీరామచంద్రుడు, శ్రీకృష్ణుడు, వేంకటేశ్వరుడు మహేశ్వరుడు, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మహేశ్వరుడు, దుర్యోధనుడు పాత్రలు రావణుడు, బ్రహ్మ రావణుడు, తన అక్క సుధేష్ణ దేవి యోగశేమాలు తల్లికి ఇచ్చిన మాటకు కట్టుబడి. ధూ కటిక బ్రహ్మచారి సింహబాలు కీచక, గ్రామ రైతు మరియు తన నటనా నైపుణ్యంతో అందరినీ మెప్పించిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన యోధుడు. రాజకీయ రంగంలో ఎన్నో సంక్షేమ పథకాలకు నేతృత్వం వహించి, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకొచ్చి ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన సంస్కర్త, నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా దేశ వ్యాప్తంగా చరిత్ర సృష్టించిన సంస్కర్త. అటువంటి అభ్యుదయ భావాలు కల్గిన వ్యక్తికి ఇప్పటి వరకు (మరణించి 27 సంవత్సరాల తర్వాత కూడా) మన దేశ అత్యున్నత పురస్కారం. భారతరత్న అవార్డు ప్రధానం చేయకపోవడం చాలా దురదృష్టకరం.అందుకే ఈ మహనీయుడు (101వ జయంతి సందర్భంగా ఈ ఏడాది నిర్వహిస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు, సంస్కర్తలు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువకులు గళం విప్పి కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వినిపించాలి అని తెలియజేశారు.

జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పలమనేరు: చిత్తూరు జిల్లా వర్క్ బోర్డ్ సెక్రటరీగా నియమితులైన మోహిద్దీన్ బాషాను చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అలియాస్ వాసు శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మాజీ టౌన్ కన్వీనర్ మండీ సుధా పాల్గొన్నారు.

వైభవంగా కొండ చుట్టూ ఉత్సవం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : మండలపరిధిలోని ఆలత్తూరు గ్రామంలో కొండ చుట్టూ ఉత్సవము చాలా వైభవంగా జరిగింది.పరిసర గ్రామ ప్రజలు విచ్చేసి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ మండపం లోని శ్రీ వినాయకుడికి పూజలు కావించి పిల్లాపాపలతో పెద్ద ఎత్తున పెట్టినటువంటి అంగళ్ళలో వారికి కావలసినవి కొనుక్కుంటూ కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుష్పాంజలి సర్వేసులు,వైఎస్ఆర్సిపి పార్లమెంటు కార్యదర్శి పురందరు, ఎక్స్ సర్పంచ్ శ్రీధర్మయ్య, వైస్ సర్పంచ్ చిన్ని, గ్రామస్తులు చిరంజీవి రెడ్డి, జనార్దన్ రెడ్డి, పూజారి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునీంద్ర బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం నాడు సీఐ మద్దయ్య చారి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగినప్పుడు మొట్టమొదటిగా పోలీసులు గుర్తుకు రావాలన్నారు అక్కడికి వెళ్తే మనకు న్యాయం జరుగుతుందని ప్రజలు నమ్మాలని ఆ విధంగా మనం కూడా ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని ఆయన అన్నారు అదేవిధంగా రాత్రిపూట గస్తీలు నిర్వహించాలని అక్రమ రవాణా పై దృష్టి సారించాలని ఆయన అన్నారు తర్వాత రికార్డులు తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వందన తెలిపారు మంగళవారం నాడు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం తరఫున అందించే పథకాలు వర్తిస్తాయని లేదంటే వర్తించవు అని ఆమె అన్నారు అదేవిధంగా పీఎం కిసాన్ పథకం వర్తించేందుకు ఈ కేవైసీ చేసుకొని ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని అప్పుడే ఈ పథకం వర్తిస్తుంది ఆమె అన్నారు రైతులకు వ్యవసాయానికి సంబంధించి సూచనలు సలహాలు ఇచ్చేందుకు మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.

ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-పలమనేరు : శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గొప్ప ముగ్గుల పోటీ జరపడం జరిగింది. అందులో సుమారు 50 మంది పాల్గొనడం జరిగిందన్నారు.మొదట ఐదు బంపర్ ప్రైజులు మరియు మిగిలిన 35 మందికి ప్రతి ఒక్కరికి ఒక కన్సోలేషన్ ప్రైస్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ వీరి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ రెడ్డి హేమంత్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,డైరెక్టర్లు గోవిందు, చాపల బాబు, గణేష్, ప్రసాద్ రెడ్డి, హేమంత్ యాదవ్, రాజేష్, లోకేష్, షరీఫ్, మొదలగు వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నూతన తిరుపతి జిల్లాలో మొదటిసారిగా 74వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో 74వ గణతంత్ర వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగష్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని అదే స్ఫూర్తితో రిపబ్లిక్ డే వేడుకలు కూడా నిర్వహించాలని అన్నారు. రిపబ్లిక్ డే దినోత్సవంలో జిల్లా అభివృద్ధి పై ప్రసంగ పాఠం నిమిత్తం వివిధశాఖలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సాధించిన అభివృద్ధిపై నివేదికలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి వెంటనే అందించాలని అన్నారు. విద్య , వైద్యం, రీసర్వే, హౌసింగ్ , ప్రజాపంపిణీ , సచివాలయాలు , మహిళా సాధికారత వంటి వాటిపై ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ఏర్పాటు చూడాలని అన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వి.మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కళాశాల సంయుక్తంగా నిర్వహించేలా చూడాలని అన్నారు. పోలీస్ యంత్రాగం పెరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లు నగరపాలక సంస్థ , రెవెన్యూ , తుడా సహకారం వుంటుందని సూచించారు. జిల్లా అధికారులు తమశాఖ విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు , సిబ్బందికి ప్రశంసా పత్రాల జాబితా కలెక్టరేట్ కు పంపాలని సూచించారు. ఈ సమీక్షలో నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి , జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓలు కనకనరసా రెడ్డి, కిరణ్ కుమార్ , తుడా సెక్రటరీ లక్ష్మి , ఎఒ జయరాములు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డి వ్యక్తిగత సిబ్బందికి చెవిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి కారుకు గత రెండు రోజుల క్రితం ప్రమాదం జరిగిన విషయం విధితమే. ప్రమాదం జరిగిన సమయంలో ఆ కారులో మిథున్ రెడ్డి లేక పోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఆయన వ్యక్తి గత సిబ్బంది, భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రమాదంలో గాయపడిన ఎంపీ మిథున్ రెడ్డి భద్రతా సిబ్బంది గోపీనాథ్, సుధా, చంద్రలతో పాటు డ్రైవర్ నారాయణలను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు.

రిలయన్స్ జ్యువల్ డ్రీమ్ డైమండ్ సేల్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: రిలయన్స్ జ్యువల్స్ డ్రీమ్ డైమండ్ సేల్ తో ప్రత్యేకమైన డిజైన్లు, ప్రత్యేక కలెక్షన్లు, వివిధ ఆసక్తికరమైన ఆఫర్ల ద్వారా రిలయన్స్ జ్యువల్స్ తన వినియోగదారులకు ఉత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించుటకు కట్టుబడి ఉంది. డ్రీమ్ డైమండ్ సేల్ తో ఈ బ్రాండ్ తన కళా పోషకులకు అద్భుతమైన హస్తకళతో విస్తృత శ్రేణి వజ్రాల ఆభరణాల డిజైన్ల అనుభవాన్ని పొందే అనుభవాన్ని అందిస్తోంది. ఖచ్చితమైన చేతి-పని ఉన్న వజ్రాల డిజైన్లతో, ఈ వజ్రాల కలెక్షన్ నెక్లెస్ సెట్లు, పెండెంట్ సెట్లు, గాజులు, బ్రేస్లెట్లు, ఉంగరాలు, మరెన్నో మంత్రముగ్ధులను చేసే డిజైన్లను అందిస్తుంది. డ్రీమ్ డైమండ్ సేల్ లో వజ్రాల విలువపై 25 శాతం వరకు అద్భుతమైన డిస్కౌంట్ తో వజ్రాల ఆభరణాలను కొనుగోలు చేసి వాటిపై తిరుగులేని ఆదాను ఆనందించవచ్చు. ఈ ఆఫర్ ఫిబ్రవరి 14 వరకు మాత్రమే ఉంటుందని రిలయన్స్ జ్యువల్స్ సీఈవో సునీల్ నాయక్ పేర్కొన్నారు.

వైకాపా యువనాయకుడు మృతి - ప్రజా నాయకుడిని కోల్పోయాం
తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి - సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ యువనాయకుడు చిట్టిబోయిన గోపి యాదవ్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. మండలంలోని వేదాల శ్రీనివాసపురం పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో ఆయన స్వగ్రామమునందు సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, తిరుపతి ఎం.పి మద్దిలగురుమూర్తి లు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. మండలంలో వైసీపీ పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి వెనుకబడినవర్గాల వర్గాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. పార్టీ లో మంచి పట్టు కలిగిన వ్యక్తి, ఎదుగుతున్న నాయకుడు నేటి యువతకు ఆదర్శవంతుడు విద్యావంతుడు, మృతి చెందడంతో పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆరణి విద్యానాథ్ రెడ్డి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జె గోపాల్ రెడ్డి, వరదయ్యపాలెం మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ ఉప సర్పంచ్ కే ఎం రాజ,మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, బి ఎన్ కండ్రిగ వైస్ ఎంపీపీ మునిక్రిష్ణారెడ్డి, దేవత సంజీవయ్య,హరిప్రసాద్, కాటూరు ఎంపిటిసి ఎన్ రవి, ఏఎంసీ డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గం ఏడు మండలాల వైకాపా మండల పార్టీ నాయకులు, నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆయనకు నివాళులర్పించారు.

పోలీస్ రిక్రూట్మెంట్ ఏపీఎస్ఎల్పిఆర్బి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు:ఎస్పీ

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఏపీఎస్ఎల్పిఆర్బి పరీక్షను ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు భద్రతా పరమైన అంశాలపై మరియు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి గూడూరు ఆదిశంకరాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల లో పోలీసు అధికారులు , రీజినల్ కోఆర్డినేటర్ లతో సమీక్ష నిర్వహించారు.సమీక్ష అనంతరం పరీక్షల నిర్వహించు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించ వలసిన నియమ నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేసారు. తిరుపతి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్మెంట్ ఏపీఎస్ఎల్పిఆర్బి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నామని, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా గట్టి భద్రతా చర్యలను చెప్పట్టడం జరిగిందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమించడం జరిగింది. పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్లతో పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష వ్రాయు అభ్యర్థులందరూ నియమ నిబంధనలను పాటిస్తూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షలను శ్రద్ధగా వ్రాసి ప్రతిభకనబరిచి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షిస్తున్నానని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు నందు సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర , గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, అలాగే తిరుపతి లో అడిషనల్ ఎస్పి కులశేఖర్ అడ్మిన్ లా అండ్ ఆర్డర్, తిరుపతి వెస్ట్ డిఎస్పి నరసప్ప , పుత్తూరు లో అడిషనల్ ఎస్పి శ్రీమతి విమల కుమారి క్రైమ్, పుత్తూరు డిఎస్పి రామరాజు, సిఐలు రీజినల్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి:ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కోరారు. తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి, చిన్నకనపర్తి, హరిజనవాడ ప్రాంతాల్లో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధుసూదనరెడ్డి హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నతాశయంతో నవరత్నాలు ప్రవేశ పెట్టారన్నారు. నవరత్నాల ద్వారా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి పథకాలు అందజేయలేదన్నారు. నవరత్నాలతో జగన్ ప్రభుత్వానికి ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తోందన్నారు. అయితే కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా జగన్ సర్కారుపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ ఆరోపణలు ప్రజలు నమ్మకూడదని కోరారు. కాగా ఈ గ్రామాల్లో బియ్యపు మధుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయంటూ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఉప్పు వాసుదేవ నాయుడు, జడ్పీటీసీ అర్చనాదేవి, మాజీ ఎంపీటీసీ మణి నాయుడు, సర్పంచ్ విమల గోపి, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, రామకృష్ణ నాయుడు, చెంగరాయులు నాయుడు, గాలి బాలాజీ నాయుడు, వెంకటకృష్ణయ్య నాయుడు, పార్థసారథి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, అంజూరు వసంత్ రావు, కనగాల దేవేంద్ర, రఘురాం, బుద్ధా కిషోర్, దేవేంద్ర సురేష్, చంద్ర, పేళ్ళూరు దాము, సుబ్రహ్మణ్యం, పీఎస్ ప్రసాద్, శివ, అంకయ్య, జయరామయ్య, రాజా, రత్న, నాగరాజు, పెంచలయ్య, గంగయ్య యాదవ్, సాలపక్షి చలపతి, సత్యం ఆచారి, పల్లమాల సురేష్, రాఘవులు, ప్రభాకర్, శివారెడ్డి, వెంకటేష్, సుబ్బయ్య, జగదీశ్వర్ రెడ్డి, రాజయ్య, మునిశేఖర్, నరేంద్ర, మోహన్ కిషోర్ నాయుడు, రమణయ్య నాయుడు, రమణ రెడ్డి, దీపక్ రెడ్డి, పోదలం భాస్కర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గంధం శీను, రాజేంద్ర, భాస్కర్, కొమ్మనుగుంట మోహన్, సూరమాల వెంకటయ్య, పిల్లమేడు గురవయ్య, ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణ్కుమార్రెడ్డి, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి నెల్లూరు జిల్లా కావలికి చెందిన రసప్పగ సుబాన్ సింగ్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం రూ.55,555 విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీ నిర్మాత దిల్ రాజు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు దంపతులు దర్శించుకున్నారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో వీరికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా దర్శనానంతరం ఆలయ వెలుపల సినీ నిర్మాత దిల్ రాజు మాట్లాడారు. ప్రముఖ హీరో విజయ్ నటించిన 'వారసుడు' చిత్రం విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శైవక్షేత్రం దర్శించుకోవడం తనకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ శైవ క్షేత్రంలోని అద్భుతమైనటువంటి ఈ కళాఖండాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మిన్నల్ రవి, పోతూరు శ్రీనివాసులురెడ్డి, వజ్రం కిషోర్, మద్దాల శ్రీనివాసులు నాయుడు, వినయ్ కుమార్, హరినాథరెడ్డి, బాలాజీ రెడ్డి, చింతగుంట సునీల్ కుమార్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ
19నుంచి మూడ్రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో కార్యక్రమం
ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్తు ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీ.వీ నాగార్జునరెడ్డి తెలిపారు. ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ మూడు విద్యుత్తు పంపిణీ సంస్థలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం నుంచి పాల్గొంటారన్నారు. ఏపీఈఆర్సీ ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ప్రజాభిప్రాయ సేకరణ (మాక్ డ్రిల్) కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కమ్ ల సిఎండిలకు సూచించారు. ఎక్కువ మంది వినియోగదారులు పాల్గొనేలా విద్యుత్తు సిబ్బందితో ప్రచారం చేయాలన్నారు. సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి వినియోగదారులు/ అభ్యంతరదారులు తమ సలహాలు/ సూచనలు/ అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత రెండేళ్ల తరహాలోనే ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాలోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం(ఎస్ఈ ఆఫీస్) లేదా డివిజన్ కార్యాలయం (ఈఈ ఆఫీస్) నుంచి ఎక్కడి నుంచైనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపొచ్చని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. నమూనా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తో పాటు సభ్యులు ఠాకూర్ రామసింగ్, సెక్రటరీ కె రాజబాపయ్య, సీపీడీసీఎల్ సిఎండి జె పద్మ జనార్దన్ రెడ్డి, ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు, మూడు విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం: సెబ్ డీఎస్పీ జానకి రామ్

విశాలాంధ్ర - గూడూరు : క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ శాఖ డీఎస్పీ జానకిరామ్ అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ప్రెస్ (ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్) అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల జట్లతో క్రికెట్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉంటున్న పలు శాఖల ఉద్యోగులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులతో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు గూడూరులో ప్రెస్ (ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్) అసోసియేషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరంతరం తీవ్రమైన పని ఒత్తిడిలో ఉంటున్న ఉద్యోగులు ఆటవిడుపుగా క్రికెట్ పోటీలు నిలుస్తాయని రాబోయే రోజుల్లో కూడా పోటీలు నిర్వహించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా పోటీలను ప్రారంభించారు. ఉత్కంఠంగా సాగిన పోటీలలో ఎలక్ట్రానిక్ మీడియా జట్టు పోటీ పడగా ఎలక్ట్రానిక్ మీడియా జట్టు విజయం సాధించింది. సాయంత్రం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెల్లి బ్లి కల్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ విజయ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ పవన్ కుమార్ నిర్వాహకులు ఆత్మకూరు సురేష్, మస్తాన్, పలు శాఖల ఉద్యోగులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

బొజ్జల కుటుంబాన్ని విమర్శించే అర్హత బియ్యపు మధుకు లేదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి, సీనియర్ తెలుగుదేశం పార్టీ దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను విమర్శించే అర్హత శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి లేదని తిరుపతి పార్లమెంటు ఎస్టీ అధ్యక్షులు సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తన మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన హయాంలో శ్రీకాళహస్తిని ఎంతో ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలు, పరిశ్రమలు వచ్చాయన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని రోడ్లు ఆయన పుణ్యమేనన్నారు. శ్రీకాళహస్తిలో వంద పడకల ఆస్పత్రి కూడా ఆయన మంజూరు చేయించిందేనన్నారు. గురుకుల విద్యా సంస్థలు కూడా ఆయన పుణ్యమేనని ఆయన తెలిపారు. పురపాలక సంఘం నూతన కార్యాలయం కూడా ఆయన హయాంలోనే మంజూరు చేయించారన్నారు. శ్రీకాళహస్తిని అమృత పథకం జాబితాలో చేర్పించింది కూడా ఆయనేనని సుబ్బయ్య తెలిపారు. ఇలా చెబుతూ పోతే బొజ్జల హయాంలో ఎన్నో ఉన్నాయన్నారు. బియ్యపు మధు నాలుగేళ్ల వ్యవధిలో ఏం అభివృద్ధి సాధించాడో అర్థం కావడం లేదన్నారు. రాజీవ్ నగర్ లో ప్లాట్లు ఆక్రమించడం... అనుచరుల చేత ఇతరులకు విక్రయించడం బియ్యపు మధు చేసే గొప్ప పని కార్యక్రమన్నారు. దేవుని భూమిని కైలాసగిరుల్లో మట్టిని అక్రమంగా విక్రయించిన ఘనత కూడా బియ్యపు మధుదేనని సుబ్బయ్య విమర్శించారు. సొంత బావమరిది శ్రీధర్ రెడ్డి మంచోడు కాదని పోలీసు కేసులు పెట్టించిన ఘనత కూడా ఆయనదే అన్నారు. అరాచకాలకు మారుపేరైన బియ్యపు మధుసూదనరెడ్డి ఇక స్థాయి మరచి బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇంకోసారి ఇలాంటి చవకబారు విమర్శలు చేస్తే సహించమని ఆయన హెచ్చరించారు.

కలెక్టర్ కాన్ఫరెన్స్లో గూడూరు ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కి జిల్లా అధికారులతో పాటు గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్ని శాఖలను సమన్వయ పరుచుకుంటూ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారని ఆర్డీఓ తెలిపారు.

బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందు ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఇతర సంఘాల పిలుపుమేరకు ఈరోజు అనగా 17 జనవరి 2023 మరియు రేపు 18 జనవరి 2023 ధర్నా కార్యక్రమం బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందు ఈరోజు జరిగినది ఈ కార్యక్రమమునకు ఏఐబిఎస్ఎన్ జిల్లా అధ్యక్షులు కుమార్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవింద్ స్వామి హాజరయ్యారు. కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరెన్నో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని ఉద్దేశంతోనే బిఎస్ఎన్ఎల్ లాభసాటిలో లేదని జనవరి 2017 నుండి రావలసిన రివిజన్ మరియు పెన్షన్ రివిజన్ పక్కదారిన పట్టిస్తున్నారని అలాగే వైజాగ్ లో ఉన్న స్టీల్ ప్లాంట్ ఎంతో ఆదాయంలో కూడుకున్నది దానిని ప్రైవేట్ పరం చేయాలని విజడీకరించడం జరిగినది కర్లపూడి గోవింద స్వామి మాట్లాడుతూ అక్టోబర్ 2020 బిఎస్ఎన్ఎల్ కు ప్రభుత్వానికి ఓ అగ్రిమెంట్ కుదిరినది బిఎస్ఎన్ఎల్ నుండి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికాం సర్వీసు కూడా కలుపుకొని రిటైర్ అయిన వారికి 37 ఏ ప్రకారము కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతున్న పెన్షనర్లకు చెల్లించాలని అగ్రిమెంటు జరిగినది కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పదేమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం నడుస్తున్నది పెన్షన్ రివిజన్ సాధించే పరిస్థితి ఏర్పడినది కావున 17 మరియు 18 జనవరి తేదీల్లో ఆల్ ఇండియా నాయకులు తప్పని పరిస్థితుల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమమునకు ఆల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ పెన్షన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకయ్య గారు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సౌందర్య గారు ఉప జిల్లా కార్యదర్శి గుర్రప్ప, సుధాకర్, నాగరాజ్ నాయుడు, ఇంకనూ 75 మంది ఇతరులు పాల్గొనడం జరిగింది వీరందరికీ ఏఐబిఎస్ఎన్ జిల్లా సమితి రెడ్ సెల్యూట్ తెలియజేస్తున్నది ఇప్పటికే సమస్య పరిష్కారం కాకుంటే రానున్న కాలంలో అమర నిరాహార దీక్ష చేస్తామని ఏఐబిఎస్ఎన్ హెచ్చరిక జారీ చేయడం జరిగినది.

జల్లికట్టులో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే చెవిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి మండలం ఏ.రంగంపేట వద్ద జరిగిన జల్లికట్టులో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరామర్శించారు. శేషాపురంకు చెందిన మోహనయ్య యాదవ్ ను కోడె గిత్త కుమ్మడంతో తల, ముఖంపై గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు మంగళవారం పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు. ఆ కుటుంబ సభ్యులకు తోడుగా ఉండాలని స్థానిక ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డికి తెలిపారు.

కపిలతీర్థంలో ఘనంగా నవగ్రహ హోమం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నవగ్రహ హోమం ఘనంగా జరిగింది.ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పుణ్యాహవచనం, కలశ స్థాపన పూజ, నవగ్రహ ఆవాహనం, అగ్ని ప్రతిష్ఠ, హోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. జనవరి 18వ తేదీ శ్రీ సుబ్రమణ్య స్వామివారి హోమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర - గూడూరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం శరణం గచ్ఛామి నృత్య ప్రదర్శన కు సంబంధించిన కరపత్రాలను కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం గూడూరు సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించే ఈ ప్రదర్శన 20వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ముఖ్య ప్రదర్శనను దళిత సంఘాలు అంబేద్కర్ అభిమానులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ప్రజా సంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ముత్యాలయ్య, శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి డివిజన్ నాయకులు జోగి శివకుమార్, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి పామంజి. మణి, ఐద్వా నాయకులు బి. గోపి సిఐటియు మున్సిపల్ వర్కర్స్ కమిటీ సభ్యులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, బి.వి రమణయ్య, బి.సంధ్య, ఎ. చంద్రమోహన్, ఎన్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.